

# ఆకాశవాణి

## సంగీత సమీక్ష...

"పరుసవేది"

సోమవారం 19-2-51

### ద్వారం భావనారాయణరావుగారి గారి గానం

మృధువైన గాత్రశారీరంతో నాణ్యమైన సంగీతం వినిపించారు. నాటరాగము, స్వరకల్పన బాగున్నాయి. నాటరాగములో "పదనిస" ప్రయోగము అక్కడక్కడ మాత్రమే ఉపయోగించి, "పనిస" బహుళంగా వాడితే రాగభావమునకు ఏమీ కొరత కలుగదు, (నాటరాగరత్నంలో చూడండి) రక్తి కలుగుతుంది.

### ద్వారం వెంకటస్వామినాయుడుగారి వైలిను వాద్యం

తలవనితలంపుగా విజయవాడనుండి తోడి రాగము, తానం, పల్లవి వినిపించారు. తానం సమ్మోహనంగా ఉంది. గమక సహితమైన ప్రాచీన సంప్రదాయపు కర్ణాటకసంగీతము వీనుల పట్టియున్న శ్రోతలకు నేటి తోడిరాగం వింతగా తోచింది, పండినచేతులు కనుక అనుక్షణమూ మధురరసం చిలుకుతూ నడిచింది వాద్యం.

మంగళవారం ‹0- -51

### ముచ్చిపల్లి రామమూర్తిగారి వైలిను వాద్యం

చక్కని గమకజాతి, రవ్వజాతి సంగతులతో సుస్వరమైన వాద్యసంగీతం వినిపించారు. దీక్షితులవారి ప్రథమకాల కీర్తనలు సమర్థింపుతో వాయించే ప్రయత్నం చేస్తే వీరి వాద్యం వన్నెకెక్కుతుంది.

### ఈమని శంకరశాస్త్రిగారి వీణావాద్యం

ప్రాంతీయ పద్ధతి (జోనల్ సిస్టమ్) ననుసరించి ఆంధ్రదేశపు విద్వాంసులు (చాలామంది) విజయవాడ రేడియోనుండియే సంగీతం వినిపిస్తున్నారు. ఈ పద్ధతిని శ్రీ ద్వారం వెంకటస్వామి నాయుడుగారిలాంటి ప్రసిద్ధ విద్వాంసులకోసం అతిక్రమించడం ఇంతవరకూ మామూలు. మద్రాసు రేడియో నిలయంనుండి వీణ వినిపిస్తూ వచ్చిన శ్రీ శంకరశాస్త్రిగారిని నేడు విజయవాడ నుండి వాయింపించిన రేడియోవారు ఇతర ఆంధ్రవిద్వాంసులను ఇంకా చాలా మందిని మద్రాసునుండికూడా ఇకముందు వినిపిస్తారనే నమ్మకము కలుగుతోంది. ఇది ఆంధ్రదేశపు విద్వాంసులకు శుభసూచకము.

గురువారం 22-2-51

### చదలవాడ సుబ్బయ్యగారి వైలిను వాద్యం

వాయించిన ప్రతివిషయమూ. రాగమైతేనేమి, కీర్తన స్వరకల్పనలైతేనేమి విభ్రరంగా సంప్ర

దాయశైలిలో రక్తివంతముగా వాయించగలిగిన శక్తి సంపాదించారు సుబ్బయ్యగారు. నేటి అసావేరి కీర్తన, బిలహరి రాగం బాగున్నవి

శుక్రవారం 23- -5

## మర్తూరు వెంకటరత్నంగారి నాగస్వర వాద్యం

హిందోళారాగం చాలా బాగా వాయించారు. నాగస్వరవాద్యకులకు అలవాటుగా కొన్ని కీర్తనలు, కొన్ని రాగాలు వాయించడం మామూలై పోయింది. ఒకరిని చూచి ఇంకొకరు శైలు పట్టాలమీద వేసిన ట్రాలీలాగ నూతన మార్గాలపై దృష్టి మరల్చకుండా వాయించడం పరిపాటు అయింది. కొత్తరాగాలు, కొత్త కీర్తనలు సాధకంచేస్తే క్రొత్తదారుల్లో సంచరిస్తూ నూతన రుచుల శ్రోతల కందజేయడానికి అవకాశ మేర్పడుతుంది. మనోధర్మశక్తీ వృద్ధి అవుతుంది.

ఆదివారం 25-2-5

## మంగళంపల్లి బాలమురళీకృష్ణగారి గానం

హిందోళా కీర్తనలో స్వరకల్పన బాగుంది. క్రొవ్విడి హనుమంతరావుగారు విజృంభించి ఇదివరకెన్నడూ చూపించని మృదంగగానంచేశారు. "తని ఆవర్తము" చాలా బాగుంది.



1950 దశకంలో ఆనందవాణి అనే పత్రికలో " ఆకాశవాణి - సంగీత సమీక్ష " శీర్షికతో ప్రచురించబడ్డ వ్యాస పరంపరలోని కొన్ని వ్యాసాలు ఇక్కడ చూడవచ్చు.

ఇలాటివి, మరియు ఆకాశవాణికి సంబంధించిన ఏ చిన్న భాగం అయినా, అది ఆడియో అవ్వొచ్చు, ఫోటో అవ్వొచ్చు, వ్యాసం అవ్వొచ్చు, మరేదైనా అవ్వొచ్చు, అవి మీ వద్ద వుంటే పంచుకోగలరని ఆశిస్తూ....

కాపీరైటు హక్కుల ఉల్లంఘన ఉద్దేశం లేదనీ, లాభాపేక్ష / ధనార్జన ఉద్దేశమంతకన్నా లేదనీ సవినయంగా తెలియచేసుకుంటూ - ఈ వ్యాసాలు ఇక్కడ, ఇలా రేడియో అభిమానులకు అందుబాటులో ఉంచటానికి అభ్యంతరాలు ఎవరికైనా ఉంటే తప్పక తెలియపర్చండి. క్షమాపణలతో వెంటనే తొలగిస్తాను.

భవదీయుడు

మాగంటి వంశీ మోహన్

http://www.maganti.org/